క్లుప్తంగా

రూ.5 లక్షల నష్టపరిహారం అందజేత



చెక్కు అందజేస్తున్న యాసీన్

చంద్రుగొండ : విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబానికి శుక్రవారం రూ.5 లక్షల నష్టపరిహారం చెక్కును ట్రాన్స్‌కో అసిస్టెంట్ డీఈ ఎండీ.యాసీన్ అందజేశారు. మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన కుక్కల శ్రీనివాసరావు ఆరునెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందగా నష్టపరిహారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహారావు, సిబ్బంది నరుకుళ్ల సతీష్, బాబా, చారీ పాల్గొన్నారు.

ఏరియా వర్క్‌షాప్‌లో క్రేన్ ప్రారంభం

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో 16.5 లక్షలతో కొనుగోలు చేసిన 10 టన్నుల కెపాసిటీ ఉన్న నూతన ఈఓటీ క్రేన్‌ను శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ప్రారంభించారు. అధికారులు, పాల్గొన్నారు.

సన్మానం..

ములకలపల్లి : ములకలపల్లి ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో చోరీ ఘటనను 24 గంటల్లో ఛేదించినందుకుగాను ఎస్సై రాజమౌళిని ఆలయకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై ప్రారంభించారు. అర్చకుడు విస్సావజ్జుల సురేష్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, సభ్యులు పువ్వాల మంగపతి, బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, కొదుమూరి వీరగోపాల్, పువ్వాల లలితారావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగినికి..

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఆఫీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కంచర్ల శైలజ దంపతులను శుక్రవారం ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వత్సవాయి కృష్ణంరాజు, నాయకులు సురేందర్, వెంకటరత్నం, నాసర్‌పాషా, బోళ్ల కుమారస్వామి, సంతోష్‌చరణ్, ఏ రాజశేఖర్, నరసింహారావు, శరత్ పాల్గొన్నారు.

విద్యార్థికి..

చర్ల రూరల్: భగవద్గీత అధ్యాయాలను అనర్గళంగా వివరిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న గురుదేవ్ విద్యాలయం విద్యార్థి మీసాల సన్విత్ కుమార్ ను ఎస్‌కేఎస్ ఛారిటీ చైర్మన్ యస్‌కె షాజహాన్, ముంతాజ్ శుక్రవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు హెచ్ జీవీ గిరి ప్రసాద్, కో–ఆర్డినేటర్లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సంఘం కమిటీ ఎన్నిక

అశ్వాపురం: ఏఐటీయూసీ అనుబంధ మండల పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్, అధ్యక్షుడిగా ఏడెల్లి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిప్పరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, ఉపాధ్యక్షుడిగా దొడ్డా వెంకటేశ్వర్లు, సున్నం రవి, సహాయ కార్యదర్శులుగా రవి, చంద్రశేఖర్, జలెందర్, ఆర్గనైజర్‌గా గొడ్ల రమణ, కోశాధికారిగా రాజుతో పాటు మరో 20 మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైద్యుడి పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యుడి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రిలోని ఏఆర్టీ సెంటర్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఒక వైద్యుడి స్థానాన్ని భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జూన్ 29 నుంచి జూలై 5 వరకు ఏఆర్టీ సెంటర్లో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

నేడు 'సహకార' సమావేశం

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని గుంపెన సొసైటీ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో రైతుబంధుపై రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

చంద్రుగొండ: మండలంలోని గానుగపాడు గ్రామంలోని సహకార పరపతి సంఘం సమావేశం నేడు (శనివారం) ఏర్పాటు చేసినట్లు సొసైటీ సీఈఓ లంకా నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్లు విధిగా పాల్గొనాలని పేర్కొన్నారు.

సమస్యల వేదికలు..

రైతువేదికలకు నిధులు రాక నిరీక్షణ

- ప్రశ్నార్థకంగా మారిన నిర్వహణ
- ఇబ్బంది పడుతున్న వ్యవసాయశాఖ అధికారులు



గుట్టమల్లారంలోని రైతువేదిక

మణుగూరు రూరల్ : రైతులు పంట సాగుపై చర్చించుకునేందుకు, సమావేశాలు సాగులో కొత్త కొత్త విధానాలతో పాటు అధికారుల సూచనలు, సలహాలు పొందేందుకు, సమస్యల పరిష్కారానికి రైతు వేదికలను ఏర్పాటు చేసింది. ప్రతీ ఐదు వేల ఎకరాలకు ఒకటి చొప్పున, సుమారు రూ.22 లక్షలతో నిర్మించడమే కాకుండా ఒక్కో రైతువేదిక నిర్వహణకు రూ.9వేల చొప్పున కేటాయించింది. కానీ ఏడాదిన్నరగా నిధులు విడుదల కాకపోవడంతో రైతువేదిక నిర్వహణ ప్రశ్నార్థకంగా మారడంతో పాటు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి.

సీజన్ ప్రారంభం కావడంతో..

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వివిధ రకాల పంటల సాగుపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. గతంలో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు పంచాయతీ కార్యాలయాలను వినియోగించుకునే వారు. కొన్ని సందర్భాల్లో పొలాల్లోనే రైతులకు నేరుగా సూచనలు ఇచ్చేవారు. ఐదు వేల రైతులకు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి నిర్మించిన రైతువేదికలను ఏర్పాటు చేయడం వల్ల రైతు కార్యక్రమాలన్నింటికీ వాటినే వినియోగించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఏడాదిన్నరగా నిలిచిన నిధులు..

మండలంలోని రైతువేదికల నిర్వహణ సంబంధిత వ్యవసాయ అధికారులకు భారంగా మారాయి. నెలనెలా ఇచ్చే నిధులను ఏడాదిన్నరగా విడుదల చేయకపోవడంతో వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వేదికల సంబంధించి విద్యుత్ చార్జీలను సైతం చెల్లించలేని పరిస్థితులు ఉన్నాయి. మండలవ్యాప్తంగా తిర్లాపురం, గుట్టమల్లారం పంచాయతీల్లో అన్ని సౌకర్యాలతో రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతువేదికలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదు. కొన్ని నెలల తర్వాత ఏడాదిన్నర క్రితం గత ప్రభుత్వం పరిశుభ్రతకు, కాపలాదారులకు రూ.3 వేలు, విద్యుత్‌చార్జికి రూ.వెయ్యి, తాగునీటికి రూ.500, స్వీపర్‌కు రూ.వెయ్యి, సామగ్రికి రూ.వెయ్యి, శిక్షణ కార్యక్రమాల నిమిత్తం రూ.2,500 మొత్తం రూ.9వేలను కేటాయించింది. ఆగస్టు 22 వరకు ప్రభుత్వం ఈ నిధులను కేటాయించగా.. ఆ తర్వాత నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతువేదిక నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలను అధికారులు జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకుండాపోయింది.

అధికారులు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే ఆదినారాయణ



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట: అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వైద్య, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో, శాఖల వారీగా ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వర్షాకాలం దృష్ట్యా రాబోయే జ్వర సంబంధిత అనారోగ్య సమస్యలను నివారించే దిశగా ప్రజలకు తగు వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ వైద్యులకు సూచించారు. ప్రతీ మంగళవారం తప్పనిసరిగా వ్యవసాయ శాఖల అధికారులు, రైతులకు రైతువేదికల్లో అందుబాటులో ఉండి, వ్యవసాయ సంబంధమైన సమస్యలపై సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. అధికారులు పంట నమోదు వివరాలను నిబద్ధతతో రికార్డు చేయాలని సూచించారు. రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ అఫ్జల్ బేగం, తహసీల్దార్ నరేష్, ఏఓ చంద్రశేఖరరెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లు, ఏఈలు సాయికిరణ్, మహేష్, వైద్యులు మణిదీప్ పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి నివాళి

మండలంలోని బాలరాజుగూడెం గ్రామానికి చెందిన కల్లూరి వెంకటేశ్వర్లు అనారోగ్య సమస్యతో మృతి చెందగా అతను ఎమ్మెల్యే ఆదినారాయణకు బాల్య మిత్రుడు కావడంతో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఉన్నత విద్యను సద్వినియోగం చేసుకోండి

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాల ద్వారా అందించే ఉన్నత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. స్థానిక కళాశాల ఆధ్వర్యంలో ప్రచురించిన కర పత్రాలు, బ్రోచరను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, సిబ్బంది శ్రీనివాస్, వీరారెడ్డి, రాంబాబు, చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, నంద్రు రమేష్ పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కేసులే..



భద్రాచలంటౌన్: తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సీఐ సంజీవరావు



ములకలపల్లి : వాహనపత్రాలు పరిశీలిస్తున్న సీఐ వినయ్‌కుమార్

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో మైనర్లు బైకులు నడిపి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ సంజీవరావు హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన సెంటర్లలో శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మైనర్లకు బైక్‌లు ఇవ్వడంతో వారికి రోడ్డు భద్రతపై అవగాహన లేక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి : మండలపరిధిలోని ప్రధానకూడళ్లలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రాజమౌళి, సిబ్బంది వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ వినయ్‌కుమార్ మాట్లాడుతూ .. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధించాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని తెలిపారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ సతీష్‌కుమార్

మణుగూరు టౌన్/మణుగూరు రూరల్ : మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలు చిన్నాభిన్నం చేస్తాయని విద్యార్థి దశ ఎంతో కీలకమైందని అలాంటి దశలో ఇలాంటి వాటికి బానిసలు కావొద్దని సీఐ సతీష్‌కుమార్ సూచించారు. శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, ర్యాష్ డ్రైవింగ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వినియోగం, నిల్వ సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాల సంఖ్య పెరిగిపోతోందని, నేరగాళ్లు ఓటీపీలంటూ, లోన్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి...

గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ అన్నారు. ఈ మేరకు మండలంలోని చినరాయిగూడెం గ్రామస్తులతో సమావేశమై వరద సమయంలో జాగ్రత్తలు పోలీసుల సహకారం వివరించారు. సిబ్బంది బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి..



దుమ్ముగూడెం : కలెక్టర్‌తో కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం : మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ జితేష్ వి.పటేల్‌కు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరమాచినేని వినీల్ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలు వివరించారు. నాయకులు శిరపు అప్పలరెడ్డి, నటరాజ స్వామి, పూజారి సూర్యచంద్రరావు, డింగి సందీప్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా,గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని బీజీకొత్తూరులోని సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌ను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు పంప్‌హౌస్ భూ నిర్వాసితులు, బీజీ కొత్తూరు గ్రామస్తులు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తుమ్మలచెరువుకు నీరు అందించాలని, బ్లాస్టింగ్‌తో ఇళ్లు దెబ్బతిన్నాయని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, రహదారి పూర్తిగా పాడైందని రహదారి మంజూరు చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీపీ ముత్తినేని సుజాత ఉన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్

దుమ్ముగూడెం: మండలంలోని ముల్కనాపల్లి శుక్రవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారికి అవసరమైన దోమ తెరలు, సోలార్ లైట్స్ మరియు యువతకు వాలీబాల్ కిట్‌లను పంపిణీ చేశారు. సీఐ అశోక్, ఎస్సైలు కేశవ్, గణేష్, సిబ్బంది శంకర్, పృథ్వీ, శివ, నరేంద్ర, నెహ్రూ పాల్గొన్నారు.

డ్రైవర్ల వేతనాలు ఇప్పించాలి

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు రావాల్సిన వేతనాన్ని క్రమం తప్పకుండా ఇప్పించాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్, ఇఫ్టూకు చెందిన కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం ఏరియా జీఎంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, సిల్వేరు గట్టయ్య, షాబుద్దీన్, మేకల ఈశ్వర్, ఆదర్ల సురేందర్, ఇమాముద్దీన్, వెంకటరత్నం, నవీన్, నాసర్ పాషా, మంగీలాల్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

గనుల వేలం నిలిపివేయాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బొగ్గు వేలం పాటను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బస్టాండ్‌లో ప్లకార్డులతో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి మాట్లాడుతూ... బొగ్గు బావులను వేలంపాటతో ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. వెంకట రామారావు, సున్నం గంగా, లీలావతి, సీతాలక్ష్మి, నాగరాజు, జీవన జ్యోతి, లక్ష్మి కాంత్, భూపేంద్ర, రాధా, నాగలక్ష్మి, ధనలక్ష్మి, సక్కుబాయి, వెంకటరమణ, జానకమ్మ, వెంకన్న ,సౌభాగ్యం, హలీమా పాల్గొన్నారు.

'సికిల్‌సెల్'పై అవగాహన

పినపాక: సీజనల్ వ్యాధులు, సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం జానంపేట అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అప్రమత్తంగా ఉండే నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగిని, సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలో సికిల్ సెల్ ఎనీమియా(రక్తహీనత) పై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడగా పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్ ఉమేష్, ఎంఎల్‌హెచ్‌పీలు వెంకటలక్ష్మీ, ఇందిర, ఏఎన్ఎంలు చంద్రకుమారి, ఏనిక నర్సులమ్మ, మడకం శారద పాల్గొన్నారు.



పినపాక: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య, వైద్య సిబ్బంది



మణుగూరు రూరల్ : కూనవరంలో..

గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ



ఇన్వర్టర్ అందజేస్తున్న సీఐ, ఎస్సై

చర్ల రూరల్: చర్ల శాఖా గ్రంథాలయానికి సీఐ ఎ.రాజువర్మ, ఎస్సై ఆర్.నర్సిరెడ్డిలు శుక్రవారం ఇన్వర్టర్, బ్యాటరీ వితరణగా అందజేశారు. పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. లైబ్రేరియన్ చుక్కబొట్ల వంశీకృష్ణ, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్‌సాగర్‌కు వైఎస్సార్ శ్రీకారం

అశ్వాపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలోనే జలయజ్ఞంలో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టుకు కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు మాజీ ఎమ్మెల్యే చెప్పిన మాటలు అవాస్తవమన్నారు. తన ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై విమర్శలు చేస్తున్నారన్నారు.

రామచంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

మణుగూరు రూరల్ : పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన జీఓ ప్రకారం కోటి రూపాయలు ఇవ్వాలని, రామచంద్రయ్య భార్య బాపనమ్మకు కళాకారుల పెన్షన్ రూ.25వేలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సకిని రామచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, నాయకులు పాయం నర్సింహరావు, సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, గిరిజన సంఘం మండల కార్యదర్శి మడి నరసింహారావు, శంకర్, తాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

1న ఐటీడీఏ ఎదుట ధర్నా..

భద్రాచలంటౌన్: ఆదివాసీ గిరిజనలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి అటవీ అధికారుల దాడులు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జులై 1న భద్రాచలం ఐటీడీఏ ఎదుట నిర్వహించే ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి కోరారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం ర్యాలీ, ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు హక్కులు కల్పించాలని,గొత్తికోయ గిరిజనులకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలిచ్చి, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యురాలు కెచ్చెల కల్పన, డివిజన్ కమిటీ సభ్యులు సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, మహిళా సంఘం రమాదేవి, మహేశ్వరి, బ్లేస్సి, రవళి, ఆలియా తదితరులు పాల్గొన్నారు.

మనుగడ కోసం అడవులను కాపాడాలి



మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎఫ్‌డీఓ మక్సూద్ తదితరులు

బూర్గంపాడు: జీవ జాతుల మనుగడకు మొక్కలను పెంచడంతో పాటుగా అడవులను కాపాడుకోవాలని మణుగూరు ఫారెస్ట్ డివిజనల్ అధికారి మక్సూద్ అన్నారు. మోతె అటవీప్రాంతంలోని 12 హెక్టార్లలో అటవీమొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు అడవులే ఆధారమని, అడవుల అభివృద్ధికి ప్రజలకు సహకారమందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం రేంజ్ అధికారి రమేష్ , బీట్ ఆఫీసర్ భీమ్‌చంద్, ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ చెంగలరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

చర్ల: రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి శుక్రవారం చర్లలోని మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రభుత్వ పాఠశాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ప్రయివేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలని కోరారు. నాయకులు ఎంఎల్ఎస్.రెడ్డి, మండల కార్యదర్శి కొండా కౌశిక్, పాలెం చుక్కయ్య, చెన్నం మోహన్‌రావు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

బూర్గంపాడు: మారుమూల వలస ఆదివాసీ గ్రామాలైన చింతకుంట, లక్ష్మయ్య గుంపు గ్రామాల్లో శుక్రవారం మోరంపల్లిబంజర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీసాహితితో పాటుగా వైద్యసిబ్బంది నడుచుకుంటు వెళ్లి ఆ గ్రామాలలో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రవి, భవాని,జీవన్, వెంకట్రావు, సుందరవేణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండల పరిధిలోని గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి కారం మధు, ఆరోగ్య సహాయకులు కృష్ణ, నరసింహ, ఏఎన్ఎం సుజాత, ఆశలు పాల్గొన్నారు.

చర్ల రూరల్: కొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని కందిపాడులో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి శ్రీధర్ పరీక్షించి మందులను అందజేశారు. హెచ్ఈఓ వేణుగోపాల్, సిబ్బంది రాంప్రసాద్, రామకృష్ణ, నరసింహారావు, భద్రమ్మ పాల్గొన్నారు.



కరకగూడెం: నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది

డ్రైయినేజీలు లేక తిప్పలు..

- నిధులు మంజూరైనా.. మొదలుకాని పనులు



హద్దులు నిర్ణయిస్తున్న అధికారులు

చంద్రుగొండ: డ్రెయినేజీలు లేక మండలకేంద్రం వాసులు నానా తిప్పలు పడుతున్నారు. వర్షం వస్తే వరద నీరు ఇళ్లలోకి, వ్యాపార సముదయాల్లోకి చేరి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ మేరకు ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు రోడ్డులోని గ్రామ శివారు వరకు డ్రెయినేజీలు నిర్మించాలని మొరపెట్టుకుంటే అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రూ.3.20 కోట్ల నిధులు మంజూరు చేయించారు.

ప్రారంభానికి నోచుకోని వైనం..

ఈ మేరకు డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, 2023 సెప్టెంబర్ 5న ఎమ్మెల్యే మెచ్చా పనులకు శంకుస్థాపన కూడా చేశారు. కానీ పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. టెండర్ విషయంలోనే ఎక్కువ లెస్ కోడ్ చేసిన కాంట్రాక్టర్‌కు కాకుండా తక్కువ లెస్ కోడ్ చేసిన కాంట్రాక్టర్‌కు పనులు దక్కినట్లు ఆరోపణలున్నాయి.

మార్కింగ్ ఇచ్చిన అధికారులు..

డ్రెయినేజీల నిర్మాణానికి హద్దులు ఎన్ని అడుగులు నిర్ణయిస్తారనే అంశంపై అధికారుల్లో స్పష్టత లేదు. ఒకసారి 33 అడుగులు, మరోమారు 25 అడుగులే తీస్తామని అధికారులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆర్అండ్‌బీ ఏఈ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో 50 అడుగులకు కొలతలు వేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో స్థానికులు అయోమయంలో ఉన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే జులై 1న శంకుస్థాపన చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం.